చూచుచు తుదకొక యింటివీథిఅరుగుమీద చదికిల బడి పొంగిపొరలివచ్చు దుఃఖము నాపుకొనలేక పెండ్లాము పిల్లలను తలచుకొని ఉసురుసురుమనుచు వేడి నిట్టూర్పులు విడుచుచు తీవ్రమగు హృదయవేదనకు పాలగుచుండెను.

లోపల నెక్కడో పనిచేసుకొన్న కామేశ్వరమ్మగారికి యీగొడవ ఏమియు తెలియదు. వంటమనిషి వంటైనదని చెప్పుటతోడనే పెనిమిటికి కాళ్లు కడుక్కొడానికి నీళ్లిచ్చి బ్రాహ్మణ్ణి గూడా లేవి ముడిగట్టుకోమనడానికి సావిట్లో కొచ్చేసరికి పంతులుగారు ధుమధుమలాడుతూ, పడదిట్టేస్తున్నారు బ్రాహ్మణ్ణి 'ఇందుకనే కొత్తలకు పుట్టగతులుండవ'ని. ఇంతలో భార్యనుజూచి "అడ్డమైనవాళ్లను కొంపకు చేరుస్తావు. ఆబ్రాహ్మణ్ణి తిండితినండమన్నావుట. వానిపిండాకూడు పిల్లలకెయ్యి; ఆదొంగవెధవ బల్లమీదకాసులుపెట్టి మాట్లాడుతుంటూ కూర్చుంటే ఏడుకాసులు తీశాడు. కదిలేవట్టు లేదు; మెదిలినట్టూ లేదు. వాడు కట్లోని నుపాపలను తీసేవాడిలాగున్నాడు. బ్రాహ్మణుడని పనసను సొమ్ముతో విడిచిపెట్టాను. అన్నదానాలు, అతిథిపూజలు అంటూ దొంగముండాకొడుకుల నింటికి చేర్చకేం." అని ప్రారంభించాడు ఫీమేశ్వరరావుగారు. "సరి మగలి గుప్పెడు కాసులట్టుకొచ్చాను లోపలికి. అవెక్కడివి" అంటూ కామేశ్వరమ్మగారు గదిలో పరుపుక్రిందనుండి కాసులు తీసి లెక్కపెట్టి (పెనిమిటితో) "పిల్లవాడుఏడుకాసులు యింతకుముందే పట్టుకొచ్చాడు. మీ పరధ్యాన్నముకు తోడు దిక్కుమాలిన తొందరగూడాను" అని కసుకట బడ్డది.

"కాసులు పోయినాయని నే చెప్పుడు అట్టహాసం చేశానో అప్పుడు ఆబ్రాహ్మడే గొడ్డలోములై విప్పి తెచ్చియిచ్చాడే" అంటాడు ఫీమేశ్వరరావుగారు నిర్ఘాంతపోయి.

"ఎంతప్రమాదం ఎంతప్రమాదం. ఏపాపం ఘోరక్కుపట్టెదన్న మాశించిన బడుగుబాపని పడదిట్టి పైబడి కొట్టబోయి చీకట్లో చినుకుల్లో యిల్లువెడలనడిచితిరిగా! ఆ మహానుభావుని హృదయం ఎంత క్షోభపడుతూన్నదో! పగలెవ్వరూ పిడిచెడు మెతుకులు పెట్టలేదన్నాడు కూడాను. ఈ అర్ధరాత్రి ఎటుపోయెనో? శోషవచ్చి ఎక్కడనైనా పడిపోయెనేమో కదా! ఈ బ్రహ్మహత్యా పాతకమును గూడ ఒడిగట్టవలయును గాబోలు" నని కామేశ్వరమ్మగారు పరితాప పడజొచ్చెను.

మునసబుగారి కేవిూ పాలు పోలేదు. వెంటనే యిద్దరు బంట్రోతులను లాంతరు పుచ్చుకొని ఆబ్రాహ్మణుడు పోయినజాడ తెలుసుకొని వానిని దీసుకుని రమ్మని పంపెను. వారు వీథులం దిరిగి ఒకసందు ప్రవేశించుసరికి ఒక యరుగుపై రామనామస్మరణచేయుచు, మధ్యమధ్య నేదియో జ్ఞాపకము రాగా నూల్గుచు, పడుచూ లేచుచూ, నిద్రించలే దిరుగాడుచున్న పేదబాపని జూచి "యీ వేళటికి అదృష్టవంతులమే; తిరగలేక మధ్య మాసింది. ఇదుగో బాపనాయన; యిక్కడ చిక్కాడు రా! బాబు అప్పుడే యింతదూరం ఎప్పుడువచ్చావయ్యా; నీవు మా అసాధ్యుడులా ఉన్నావు!" అంటూ జవానులు దగ్గరకు వస్తూ ఉంటే "తండ్రీ! రామచంద్రప్రభూ! యింకా ఏమి అనూనుపంగా నున్నదో అప్పుడే ఏమైంది. ఇంతటితో వదిలేశారా నన్ను! దరిద్రుడు ఒడిగడితే వడగండ్లె వానకురిసింపట. ఇంతకు, దరిద్రంతో తట్టుమట్టాడుతూ లేమిడి సంసారంగదా అని దేశాలు గాని దేశాలను అడిగూసనువచ్చి, అగచాట్ల పాలై తినిగా, రామయ్యతండ్రీ! నీదయ యింతగా వచ్చిందేం. ఈ దిక్కుమాలిన పక్షిమీద! ఏమీ! నాయనా యిది; ఏనాటి శత్రుత్వమో" అని విలపించుచు బంట్రోతుల వెనువెనుకల అడుగులు తడబడుచూ నడుచుచుండెను.

వీథిలోకి రాగానే ఫీమేశ్వరరావుగారు "ఏమయ్యా, నీవు తమాషా బ్రాహ్మణుడులా ఉన్నావు. కాసులు పోయినా యంటే గప్‌చిప్‌గా కట్టుపంచ ముడి విప్పి మారుమాట్లాడకుండా బల్లమీదపెట్టి తోవను బట్టావు!"

ఇంతలో కామేశ్వరమ్మగారు "ఎంత ప్రమాదం; శాస్త్రిల్లుగారు! ఎంత పొరపాటుపని జరిగింది. కుర్రవాడు గుప్పెడూ దీసుకుని గుసగుసలోపలి గుమ్మంలోకి వస్తూ ఉంటే, కూర్చీలో కూర్చున్నవారు కునుకుతున్నారు గాబోలు! అయినా, అంతతొందరేమయ్యా, మనుష్యులకు!!

